# ఏకాంక నియమం

ఈ రోజు ఆదివారం కావడం వల్ల సోనీ వాళ్ళ స్కూల్‌కి సెలవు. అందువల్ల సోనీ ఇంట్లోనే ఉంది. సోనీ వాళ్ళ ఇంట్లో సోనీ మరియు వాళ్ళ అమ్మ ఉంటారు.

**అమ్మ:-** సోనీ..... ఈ రోజు నువ్వు ఇంట్లోనే ఉన్నావు కదా! కొన్ని సరుకులు కొని తేవాలి. తెస్తావా?

**సోనీ :-** సరే అమ్మ తప్పకుండా తెస్తాను.

3 సబ్బులు 69 రూ॥లు

5 కిలోలు 50 రూ॥లు

5 కిలోలు 200 రూ॥లు



**అమ్మ:-** మంచిది.

**సోనీ:-** అమ్మ .... తీసుకు రావాల్సిన సరుకుల లీస్ట్ ఎక్కడమ్మా



**అమ్మ:-** ఇదిగొమ్మ ఇక్కడుంది. తీసుకో దానిలో సోనీకి కొన్ని విషయాలు అర్థంకాలేదు.

1) 5 కిలోల బంగాళాదుంపలు 50 రూపాయలు అయితే 2 కిలోల బంగాళాదుంపల ఖరీదు ఎంత?

2) 3 సబ్బుల ఖరీదు 69 రూపాయలు అయితే 2 సబ్బుల ఖరీదు ఎంత?

3) 5 కిలోల భియ్యం ఖరీదు 200 రూపాయలు అయితే 3 కిలోల బియ్యం ఖరీదు ఎంత?

**సోనీ యొక్క లిస్ట్‌లో ఉన్న సరుకులు కొనడానికి లెక్క ఎవరు కడతారు?**

5కిలోల బంగాళా దుంపల ఖరీదు 50 రూపాయలు. ఒక కిలో బంగాళాదుంపలు ఖరీదు ఎంతో లెక్క కట్టడానికి ఏమి చెయ్యాలి.

50 రూపాయలను 5 సమాన భాగాలుగా విభజించాలి. అంటే, దీనిని భాగించాలి. దీని కంటే ముందు సోనీ భాగించడం నేర్చుకోవాలి. ఎలా భాగించాలో నేర్చుకోవాలి.

**ఇప్పుడు మీరు చెప్పండి, 1 కిలో బియ్యం ఖరీదును సోనీ ఎలా లెక్కించింది.?**

**మరియు ఆమె 3 కిలోల బియ్యం తీసుకొవాలి అనుకుంటుంది. దానికి ఎంత ఖర్చు అవుతుంది.?**

5 కిలోల బియ్యం = 200 రూ॥లు

1 కిలో బియ్యం ఖరీదు = 40 రూ॥లు

సోనీ 3 కిలోల బియ్యం కొనాల్సి ఉంది.

3 కిలోల బియ్యం ఖరీదు = 40×3=120 రూ॥లు

**బిల్**

**బంగాళాదుంపలు 2కేజీలు 20 రూ॥లు**

**సబ్బులు 2 - 46 రూ॥లు**

**బియ్యం 3కెజిలు -120 రూ॥లు**

**మొత్తం= 186 రూ॥లు**

**సోనీ ఏమి నేర్చుకుంది.?**

1. కొనుగోలు చేయడానికి గణితము యొక్క ఉపయోగం ఉంది.

2. కొనుగోలు చేసే సమయంలో కూడిక – తీసివేత, గుణకారం– బాగాహారాలు లాంటివి చెయ్యాల్సి వస్తుంది.

3. లిస్ట్‌లో ఉన్న సరుకులు కొనడానికి ఒకేసారి రెండు పనులు చేయాల్సి కూడా వస్తుంది.

4. ఒకటి – వస్తువుల ఖరీదు తెల్సుకోవడానికి భాగించవలసి వస్తుంది. ఇంకొకటి ఎన్ని కొన్నామో అన్నింటినీ ఒక వస్తువు యొక్క ఖరీదుతో గుణకారము చేయాల్సి ఉంటుంది.



షావుకారి



సోనాలి కుటుంబం

# వడ్డీ

సోనాలి, వాళ్ళ అమ్మతో జగత్పూర్ అనే గ్రామంలో నివసిస్తుంది. అనుకోకుండా ఒకరోజు వాళ్ళ అమ్మకి ఆరోగ్యం పాడు అయ్యింది. అమ్మకి వైద్యం చేయించడానికి తన దగ్గర డబ్బులు లేవు. ఆమెకి ఏమి చెయ్యాలో అర్థం కాలేదు. వాళ్ళ ఊరిలో ఒక షావుకారు డబ్బులు వడ్డీలకి ఇస్తాడని ఆమెకు తెల్సింది. సోనాలి వెంటనే షావుకారు దగ్గరకు వెళ్ళి, చేతులు జోడించి నమస్కరించి, వాళ్ళ అమ్మక వైద్యం చేయించడానికి 1000రూపాయలు అప్పు ఇవ్వమని 4నెలల్లో ఋణం తీర్చేస్తానని చెప్పింది.

షావుకారి 100 రూపాయలకు 10రూపాయలు వడ్డీ నెలకి అవుతుంది. అన్నాడు. సోనాలి దగ్గర ఇంకో అవకాశము లేదు. అందుకే షావుకారి దగ్గర డబ్బులు తీసుకొంది. నాలుగు నెలల తర్వాత సోనాలి 1400 రూపాయలు తిరిగి ఇచ్చేసింది.

**రండి ఈ కథను నేర్చుకుందాం**

✷ సోనాలి షావుకారి దగ్గర తీసుకున్న ధనం 1000 రూపాయలును 'అసలు' అంటారు.

అసలును ఇంగ్లీషులో PRINCIPAL అంటారు.

అసలు = 1000 రూపాయలు.

✷ అసలుతో పాటు 400 రూపాయలు ఎక్కువగా ఇచ్చింది. దీనిని వడ్డీ అంటారు

వడ్డీని ఇంగ్లీషులో INTEREST అంటారు.

వడ్డీ మొత్తం = 400 రూపాయలు.

✷ సోనాలి నుండి షావుకారికి 100 రూపాయలకి 10 రూపాయలు నెలకి రావాల్సి ఉంది. దీనిని వడ్డీ రేటు అంటారు వడ్డీ రేటుని ఇంగ్లీష్‌లో RATE OF INTEREST అంటారు.

వడ్డీ రేటు = 10% ప్రతీ నెలకి.

✷ సోనాలి 1000 రూపాయలకి నెలకి 100 రూపాయలు చొప్పున వడ్డీ చెల్లిస్తుంది. ఆమె 4 నెలలకి 400 రూపాయలు వడ్డీ చెల్లించ వలసి ఉంటుంది. 4 నెలల తర్వాత తీసుకున్న రుణం 1000 రూపాయలు, వడ్డీ 400 కలిపి మొత్తం చెల్లించింది. దీన్ని మొత్తం (AMOUNT) అంటారు. (1000+400)

మొత్తం = 1400 రూపాయలు.

✷ పూజ ఒక పేద కుటుంబంలో అమ్మాయి. ఆమె ఒక కుట్టు మిషన్ కొనవలసి ఉంది. దానికి 5000 రూపాయలు అవసరం. పూజ ఎవరి వద్ద లోను తీసుకోవాలి. క్రింది వాటిలో ఎవరి దగ్గర తీసుకోవాలి.



3% నెలవారీ 8%సంవత్సరానికి 12% సంవత్సరానికి

ఇప్పుడు మీరు సమూహంలో చర్చించుకొని, పూజ ఎవరి దగ్గర లోను తీసుకుంటుందో చెప్పండి? ఎందుకు.

ఈ రోజుల్లో వివిధ పనులకోసం లోన్లు తీసుకుంటాం. ఈక్రింద కొన్ని ఉదాహరణలు ఇవ్వబడ్డాయి. దీని గురించి మీ దగ్గరలో సమాచారం సేకరించండి. సేకరించిన విషయాలను ఒకరికొకరు పంచుకోండి.




ఖర్చు – 28990 రూ॥లు.

వడ్డీ రేటు = 13% సం॥రానికి

ఒక సంవత్సరం తర్వాత ఎంతవడ్డీ కట్టవల్సిఉంది?



ఖర్చు = 4,38,000 రూ॥లు

వడ్డీరేటు = 11% సం॥రానికి

✷ 5 సంవత్సరాల తర్వాత ఎంత వడ్డీ కట్టవల్సి ఉంది.

**గోల్డ్ లోను గురించి వివరాలను సేకరించండి.**

1. గోల్డ్ లోన్ ఎక్కడ లభిస్తుంది?

2. గోల్డ్ లోన్ ఎక్కడ తీసుకుంటే లాభదాయకంగా ఉంటుంది.

3. వడ్డీ రేటు ఎంత?